TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 57 బుధవారం, మార్చి 25, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## అందరి సహకారంతో హైదరాబాద్‌ను
# అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగర అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు, ప్రాజెక్టుల అమలు అంశాలపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. మూసీ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని అన్నారు. రూ.16 వేల కోట్లతో నగరంలో పనులు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండేళ్లలో కేవలం రూ.122 కోట్లు ఖర్చు చేస్తే పనులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు : రాజధాని నగర అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు అంశాలపై రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిగింది. దీనిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇచ్చారు. హెచ్-సిటీ కింద రూ.7,032 కోట్ల అంచనాతో 26 పనులతో పాటు రూ.1,500 కోట్లతో 49 లింక్ రోడ్లు, రూ.7,406 కోట్లతో మూడు ఎలివేటెడ్ కారిడార్లకు ఆమోదం ఇచ్చినట్టు వెల్లడించారు. రెండేళ్లలో రూ.122 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2026-27లో రూ.2250 కోట్లు ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను




దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విమర్శలు : అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ నగరంపై ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్?ఆర్?డీపీ ద్వారా ట్రాఫిక్‌ను 30 నుంచి 40 శాతం వరకు తగ్గించామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల పనులు ప్రారంభించి, 26 నెలల్లో కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మూసీపై ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధి చేస్తే రద్దీ తగ్గుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు చూస్తే పనులు తమ మనవళ్లు చూస్తారేమోనని విమర్శించారు. నగరంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయని ముఠా గోపాల్ తెలిపారు. పాత పనులను రద్దు చేసి కొత్త టెండర్ల పేరుతో ఆలస్యం చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రోటోకాల్ పాటించడం లేదు : బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులను కాంగ్రెస్ తమవిగా చెప్పుకుంటోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. జవహర్ నగర్ డంప్ యార్డ్ సమస్యను ప్రస్తావించిన మల్లారెడ్డి ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. నగరంలో అభివృద్ధి పనులు స్తబ్దుగా ఉన్నాయని, ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలో ఎన్నికల్లో ఓటమి పాలైన వారి పేర్లు ఎలా పెడతారని ప్రశ్నించారు.

## పార్టీ వీడొద్దని జీవన్ రెడ్డిని కోరాం



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడనున్నా రనే వార్తలు గత కొన్ని రోజులుగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్వయంగా రంగంలోకి దిగారు. జగిత్యాల వెళ్లిన ఆయన, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి జీవన్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, ఆయన ఎదుర్కొ ంటున్న ఇబ్బందుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవన్‌రెడ్డికి దాదాపు 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, ఆయన తమకు తండ్రి లాంటి వారని మహేశ్‌కుమార్ గౌడ్ కొనియాడారు. రాజకీయాల్లో ఎంతో సీనియారిటీ ఉన్న ఆయన పార్టీకి ఎంతో అవసరమని, కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదులుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని కారణాల వల్ల ఆయన ఇబ్బంది పడ్డ మాట నిజమేనని, అయితే పార్టీని వీడే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని తాము కోరినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళు ్లగా కష్టపడి పనిచేసిన జీవన్‌రెడ్డి వంటి నాయకులు పార్టీలోనే ఉండాలని అధిష్టానం కూడా కోరుకుంటోందని నేతలు తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు సర్దుకుంటాయని, జీవన్‌రెడ్డి పార్టీలోనే కొనసాగుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సీనియర్ నేతను బుజ్జగించేందుకు రాష్ట్ర స్థాయి నేతలు స్వయంగా వెళ్లడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఇరాన్ కొత్త సెక్యూరిటీ చీఫ్‌గా మహమ్మద్ జోల్‌ఘూద్



**ఇరాన్ :** పశ్చిమాసియాలో భీకర పోరు కొనసాగు తోంది. ఇరాన్ కు చెందిన ఇస్లామిక్ రివల్యూ షనరీ గార్డ్ కోర్ తమ ప్రతీకార దాడులను మరింత తీవ్రతరం చేసింది. ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలతో పాటు, పశ్చిమాసియాలోని పలు అమెరికా సైనిక స్థావరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. సౌదీ అరేబియాలోని చమురు నిక్షేపాలున్న తూర్పు ప్రావిన్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన 19 డ్రోన్లను సౌదీ రక్షణ బలగాలు ధ్వంసం చేశాయి. బహ్రెయిన్‌లో క్షిపణి హెచ్చరిక సైరన్లు మోగాయి. డ్రోన్ దాడుల కారణంగా బహ్రెయిన్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

## ఈవీ వాహనాలపై 20 శాతం
# డిస్కౌంట్



**హైదరాబాద్, మార్చి 24:** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించే ందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపటి ్టందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను
# గమనిస్తున్నాం



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంద న్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫ రాకు అంతరాయం ఏర్పడిం దన్నారు. పశ్చిమాసి యా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపి ంది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతి పదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదా రులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీభ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజ నం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేం దుకు రాష్ట్రప్రభు త్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

## కేంద్రం నిధులపై సభలో బీజేపీ, కాంగ్రెస్
# మాటల యుద్ధం



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్‌పై చర్చ సమ యంలో ఆరు గ్యారంటీల అమలు, వికలా ంగులు వితంతుల పెన్షన్ పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు. సీతక్క కౌంటర్ వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

## మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా
# మారిపోయింది



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సంక్షోభం గురించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మన విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక హాస్యాస్పదమైన అంశంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ ఒక మధ్యవర్తిగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాహుల్, మోదీ సర్కార్?పై విమర్శల వర్షం కురిపించారు. "మన దేశ విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది. దీన్ని అందరూ ఓ యూనివర్సల్ జోక్?లా భావిస్తున్నారు. మోదీ ఏం చేయగలరో, ఏం చేయలేరో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్?నకు కచ్చితంగా తెలుసు. ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఆయన నిన్న పార్లమెంట్?లో ఏమాత్రం సంబంధం లేని ప్రసంగం చేశారు. వాస్తవానికి ఆయన భారత ప్రధానిగా అనిపించాలి. కానీ ప్రస్తుతం ఆయన ఆ పొజిషన్?లో లేరు. దీని వల్ల ప్రజలు బాధపడాల్సి వస్తోంది. 'ఎల్?పీజీ, పెట్రోల్ ధరలు పెరగడం ఆరంభం మాత్రమే, పరిస్థితి కొవిడ్ లాగా ఉంటుందని' మోదీ అంటున్నారు. కానీ కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారో, ఎన్ని విషాధాలు జరిగాయో ఆయన మర్చిపోయారు."

## గ్యాస్ సిలిండర్ల సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
# డ్రామాలాడుతున్నాయి



**హైదరాబాద్, మార్చి 24 :** పశ్చిమాసిమా యుద్ధం ప్రారంభమైన తర్వాత దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఎక్కువైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేపట్టారు. గ్యాస్ కొరతను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. గ్యాస్ కొరతతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500లకే సిలిండర్ ఇస్తామని చెప్పడంతో.. ఉజ్వల కొనుగోళ్లు ఆగిపోయాయని తెలిపారు. ఎల్‌పీజీ కోసం ప్రజలు పెద్దఎత్తున్న క్యూలు కడుతున్నారని ప్రస్తావించారు. గ్యాస్ కొరత లేదని కేంద్రం ఎలా చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో గ్యాస్ కొరత లేదని.. అంతా బాగానే ఉందని ఎలా చెబుతోందని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వమేమో పెట్రోలియం కేంద్రం అధీనంలో ఉందని అంటోందని అన్నారు. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత.. అంటే మే 4 తర్వాత సిలిండర్ సైజ్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కొరత లేదని కేంద్రం, సప్లై లేదని రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిపి మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని ఆగ్రహించారు. ప్రతీ ఇంట్లో సిలిండర్ల సమస్య ఉందన్నారు. ఇంట్లో తన భార్య కూడా గ్యాస్ గురించి అడుగుతోందంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. ఇరాన్‌లో ఇబ్బంది ఉంటే వేరే చోట నుంచి గ్యాస్ సిలిండర్లు తెప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ సహకారంతో రూ.3.5 లక్షల వ్యయంతో గిరిజన పాఠశాలకు అభివృద్ధి పనులు



**మన మహతి న్యూస్ బూర్గంపాడ్**
గిరిజన పాఠశాలకు రూ.3.5 లక్షల అభివృద్ధి వసతులుబూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ ఆర్థిక సహకారంతో అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు రూ.3.5 లక్షల వ్యయంతో అదనపు తరగతి గది, వాష్‌రూమ్ నిర్మించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం సమాజ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మోహన్ లాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా**



మక్తల్ పట్టణంలో బి ఆర్ఎస్ బి ఆర్ ఎస్ వి. యువ నాయకులను పోలీస్ లు అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన మక్తల్ బి ఆర్ఎస్.పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు గారు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 దొంగ హామీలను నిరవేర్చకుండా పెండింగులో ఉన్న పీజ్ రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బి ఆర్ ఎస్ వీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ" ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు తీరును తీవ్రంగా ఖండించారు . ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ ఎండీ .అన్వర్ హుసేన్,ఎండీ .మన్నన్, ఎండీ .మైమూద్

## మక్తల్ లో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి జెన్కో అధికారులు స్థల పరిశీలన.



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా.**మక్తల్ లో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి జెన్కో అధికారులు స్థల పరిశీలన చేశారు. మక్తల్ లో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలించాల్సిందిగా గత కాబినెట్ సమావేశం లో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఈ రోజు జెన్కో అధికారులు మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల ప్రాంతం లో పర్యటించి ప్లాంట్ ఏర్పాటు పై సాధ్యాసాధ్యాలను వారు పరిశీలించారు.
మక్తల్‌లో కొత్తగా ఏర్పాటు చేయనున్న థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. 2030 నాటి విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులలో మక్తల్ కూడా ఒకటి. భవిష్యత్తు విద్యుత్ అవసరాల కోసం, ముఖ్యంగా 2030 నాటి 6 వేల మెగావాట్ల డిమాండ్ అంచనాతో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఈ స్థల పరిశీలనలో జెన్కో ఎస్. ఈ రామకృష్ణా రెడ్డి, ఈ.ఈ నవీన్, ఏ డి ఈ గంగారామ్, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి వినోద్ కుమార్,కృష్ణా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ, మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, సర్పంచ్ నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబులేష్,బీరప్ప గౌడ, నాగేశ్వరరావు,కట్టా సురేష్ గుప్తా, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియమకాలు చేపట్టాలి.జీపిఎఫ్ చెల్లింపులు వేగవంతం చేయాలి

**జెడ్పి సీఈఓ కు తపస్ వినతి**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**లో నాలుగు సంవత్సరాల నుండి కారుణ్య నియామకాలు జరగడంలేదని వాటిని త్వరగా నియమించి న్యాయం చేయాలని జిల్లా పరిషత్ సీఈవో మొగులప్పకు తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అంతేకాకుండా జిపిఎఫ్ చెల్లింపులు వేగవంతం చేసిఆన్లైన్లు త్వరగా పూర్తి చేయాలని కోంరు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా, రవీందర్ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, నారాయణపేట మండల ప్రధాన కార్యదర్శి చిన్న నర్సింలు,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు పాల్గొన్నారు.

# గోపీనగర్ ఈద్గా భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జీహెచ్ఎంసీ ప్రజావాణిలో కమిషనర్, తహసీల్దార్ లకు వినతి**
**- హిందూ-ముస్లిం కమిటీలు, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఫిర్యాదు**





**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 24**
శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపీనగర్ కాలనీలో గల ఈద్గా భూమిని అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మోతీ మసీద్ ఈద్గా కమిటీ మరియు జనచైతన్య ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌కు, అలాగే శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ ,డిప్యూటీ కలెక్టర్ కు వారు వేర్వేరుగా ఫిర్యాదు చేరు.?ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సర్వే నంబర్ 64/1 లో దశాబ్దాలుగా ముస్లిం కమ్యూనిటీ ఆధీనంలో ఉన్న ఈద్గా భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈద్గా వెనుక భాగంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, దీనివల్ల స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలగడమే కాకుండా శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీ వాసులు పేర్కొన్నారు.? 1973 నుండి ఉన్న రికార్డుల ప్రకారం ఈ భూమి ఈద్గా ఆధీనంలో ఉందని, శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణల నుండి ఈద్గా స్థలాన్ని కాపాడాలి.ఈ కార్యక్రమంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాజర్ఘాట్ రమేష్, మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జాకీర్ అహ్మద్, నెహ్రూనగర్ నూరానీ మసీద్ అధ్యక్షులు గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ మరియు బాపునగర్, గోపిన గర్, నెహ్రూనగర్ కాలనీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతంలో ఆధునిక కృత్రిమ మేధస్సుపై కార్యశాల.







**సంగారెడ్డి, మార్చ్ 24,మన మహతి న్యూస్:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ కు చెందిన గణిత, గణాంక శాస్త్ర విభాగం 'ఆధునిక ఏఐ అన్వేషణ: సహజ భాషా ప్రాసెసింగ్ నుంచి అభిజ్ఞా మేధస్సు వరకు' పేరిట నిర్వహిస్తున్న రెండు రోజుల ఆచరణాత్మక కార్యశాలను మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ శిబా ఉద్గాట ముఖ్య అతిథిగా, కేపీఎమ్ జీ గ్లోబల్ డెలివరీ సెంటర్, హైదరాబాదుకు చెందిన డాక్టర్ కె. సంపత్ కుమార్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ, మానవ మెదడు యొక్క అద్భుతమైన సామర్థ్యాలను, దక్షతను వివరిస్తూ, మానవ మేధస్సు అనేక అంశాలలో కృత్రిమ మేధస్సును అధిగమిస్తూనే ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో ఉండాలని, నిరంతరం నేర్చుకోవాలని, ఏఐని సామాజిక ప్రయోజనానికి ఒక సాధనంగా బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ప్రొఫెసర్ ఉద్గాట ప్రోత్సహించారు.ఏఐ యొక్క వేగవంతమైన పరిణామం గురించి గౌరవ అతిథి ప్రసంగిస్తూ, 'అటెన్షన్ ఈజ్ ఆల్ యు నీడ్' వంటి ప్రాథమిక పరిశోధనల నుంచి చాట్ జీపీటీ వంటి ఆధునిక అప్లికేషన్ల వరకు దాని పురోగతులను వివరించారు. వివిధ పరిశ్రమలలో ఏఐ తీసుకొస్తున్న పరివర్తనాత్మక ప్రభావాన్ని, ఏఐని వినియోగించుకోవడంలో పెరుగుతున్న డెవలపర్ల పాత్రను వివరించారు. సైబల్ సెక్యూరిటీతో సహా కొత్తగా ఎదురయ్యే సవాళ్లకు సిద్ధంగా ఉండాల్సిన ప్రాముఖ్యతను డాక్టర్ సంపత్ కుమార్ వివరించారు. ఈ కార్యశాలలో డాక్టర్ పి.కృష్ణమూర్తి (ఐఐఐటీ హైదరాబాదు), ప్రొఫెసర్ రమేష్ కుమార్ మిశ్రా (హైదరాబాదు విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ (ఐఐటీ ఖరగ్ పూర్) వంటి ప్రముఖ నిపుణులు పాల్గొంటున్నారు. కృత్రిమ మేధస్సు, సహజ భాషా ప్రాసెసింగ్, కాగ్నిటివ్ సైన్స్ లలోని ఇటీవలి పురోగతులను, వాటి గణిత, గణన పునాదులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రముఖ సంస్థలకు చెందిన విద్యావేత్తలు, పరిశోధకులు నైపుణ్యోపన్యాసాలు చేయడంతో పాటు ఆచరణాత్మక శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇందులో పాల్గొంటున్న వారు, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, ఏజెంటిక్ ఏఐ, బహుభాషా ఎన్ఎల్ పీ, కాగ్నిటివ్-ప్రేరిత వ్యవస్థలతో సహా అభివృద్ధి చెందుతున్న ఏఐ సాంకేతికతలపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంతో పాటు వివిధ పరిశ్రమలలో వాటి వినియోగంపై అవగాహనను కూడా ఏర్పరచుకుంటున్నారు.
తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా అతిథులను స్వాగతించి, సత్కరించారు. విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ మార్గదర్శనంలో, డాక్టర్ కె.కృష్ణ, డాక్టర్ కె.భీమశంకర్ సహకారంతో డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి ఈ కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర, దీప, సుష్మిక, స్నేహలు వారికి సహకరిస్తున్నారు. ఎం.ఎస్సీ. డేటా సైన్స్, బీ.ఎస్సీ. సీఎస్ సీఎస్, బీ.ఎస్సీ. స్టాటిస్టిక్స్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు పలువురు అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు తదితరులు ఈ కార్యశాలలో పాల్గొంటున్నారు.

# గీతంలో జాతీయ టెక్ ఫెస్ట్ హవానా ప్రారంభం





**సంగారెడ్డి, మార్చ్ 24,మన మహతి న్యూస్ :**ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెండు రోజుల జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ హవానా-2026 మంగళవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యం అనుభూతులతో స్ఫూర్తిని రగిల్చే ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహిస్తోంది. అత్యాధునిక ఆవిష్కరణలను అన్వేషించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, అవకాశాల సరిహద్దులను పునర్నిర్వచించడానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తోడ్పడుతోంది.ప్రారంభోత్సవంలో కాగ్నిటివ్ బోటిక్స్ చైర్మన్ ఉదయ కుమార్ దింత్యాల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి పరిశ్రమలను తీర్చిదిద్దడంలో సాంకేతికతకున్న పరివర్తన శక్తిని నొక్కిచెబుతూ, స్పష్టత, లక్ష్యంతో సమస్యలను పున:సృష్టించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. యాడ్ఆన్ మో సహ వ్యవస్థాపకుడు శ్రావంత్ గాజుల ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొని, కీలకమైన వ్యవస్థాపక అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వచ్చి, సమస్య పరిష్కారంపై దృష్టి సారించి, అర్థవంతమైన వృత్తిపరమైన నెట్ వర్కులను నిర్మించుకోవాలని సూచించారు.
ప్రారంభోత్సవ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి పాల్గొనగా, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని స్వాగతోపన్యాసం చేశారు. జీ-ఎలక్ట్రా ఉపాధ్యక్షుడు ఏ.వేణుగోపాల్ స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్ కార్యకలాపాలపై నివేదికను సమర్పించగా, సంయుక్త కార్యదర్శి కె.శ్రావ్య వందన సమర్పణ చేశారు. సహ నిర్వాహకురాలు డాక్టర్ డి.అనిత, జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం.గౌరీశంకర్ లతో కలిసి అధ్యాపకుడు ఎం. నరేష్ కుమార్ కార్యక్రమ నిర్వహణను సమన్వయం చేశారు. హవానా-2026లో రోబో రేస్, రోబో సాకర్, ప్రాజెక్టు ఎక్స్ పో, హ్యాకథాన్, కోడథాన్ వంటి విభిన్న రకాల పోటీలతో పాటు, కృత్రిమ మేధస్సు, బ్లాక్ చెయిన్, రోబోటిక్స్ వంటి వర్ధమాన సాంకేతికతలపై సెషన్లు కూడా నిర్వహించారు. హైదరాబాదు నలుమూలల నుంచి 25 కళాశాలలకు చెందిన పలు బృందాలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమం విజ్ఞాన వినిమయం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో పరస్పర సహకారానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది. తద్వారా ఆవిష్కరణలను, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించాలనే గీతం యొక్క నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేసింది. బుధవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా మహ్మద్ అబ్దుల్ సలీమ్ పదోన్నతి

**మేడ్చల్ నుండి మహబూబ్‌నగర్‌కు బదిలీ**
**ఘనంగా సన్మానించిన జిల్లా వైద్యాధికారి డా. ఉమా గౌరీ**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 24**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అబ్దుల్ సలీమ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారు. ఆయన మహబూబ్‌నగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా మంగళవారం జిల్లా కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ ముఖ్య అతిథిగా హాజరై, అబ్దుల్ సలీమ్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో సలీమ్ అందించిన సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యాలయ నిర్వహణలో ఆయన చూపిన చొరవ, అంకితభావం తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. పదోన్నతిపై కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కార్యాలయ సిబ్బంది సలీమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయనతో తమకు ఉన్న పని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు, పర్యవేక్షకులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి: టిపిటిఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ

**- పి ఆర్ సి, పెండింగ్ డి ఎ లను విడుదల చేయాలి**

**-సిపిఎస్ రద్దు చేయాలి**

**మన మహతి న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఎదుట తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలని, పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి నిధులు కేటాయించాలని, పెండింగ్ డీఏలు, బిల్లులు విడుదల చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హరిలాల్ నాయక్, జోగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే తగిన నిధులు కేటాయించడం అవసరమని తెలిపారు. రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలు ఒకేసారి విడుదల చేయాలని, 2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు.అలాగే కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, వారి సేవలను రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలల సిఆర్టిలు, రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, భద్రాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివ ప్రశాంత్, వీరభద్రం సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు మెమోరాండం సమర్పించారు.ఈ నిరసనలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, అకడమిక్ సెల్ కన్వీనర్ ఎం.రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.మాధవ రెడ్డి, బి.ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు, వి.సరియా, పి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శులు జి.భాగ్య రావు, ఎస్.కృష్ణ బాబు, జిల్లా కౌన్సిలర్స్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుసం వెంకటేశ్వర్లు, బి.వెంకట్ రామ్, పి.సర్వేశ్వర రావు, బి.రామరాజు, పి.సమ్మయ్య, బి.రవి, సుందర్, రామనాథం, శ్రీనివాస్, చెన్నారావు, పి.సత్యనారాయణ, చింతబుచ్చిరాములు, పూర్ణిమ, కవిత, కన్నమ్మ, టీ.ఇమ్మానియేల్, బి.కస్నా నాయక్, బి.లింబ్యా, ప్రకాష్ రావు, ముత్తయ్య,, రామకృష్ణ పాల్గొన్నారు.



# విద్యుత్ బస్సులు ఆర్టీసీకే ఇవ్వాలి: సీఐటీయూ డిమాండ్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బస్టాండ్ ఎదుట నినాదాలు చేస్తూ విద్యుత్ బస్సులను ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ఆర్టీసీ యే కొనుగోలు చేయాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ ఆర్టీసీ, సింగరేణి వంటి సంస్థలు రాష్ట్రానికి కీలకమైనవని, వాటిని ప్రైవేటుపరం చేయడం సరైంది కాదన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, మహాలక్ష్మి పథకం వల్ల పెరిగిన పని భారం తగ్గించాలని కోరారు. విద్యుత్ బస్సులను ప్రైవేటుకు ఇవ్వడం వల్ల డిపోలు మూతపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అలాగే కార్మికులపై రోజురోజుకు పని భారం పెరుగుతోందని, రిటైర్డ్ ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టాలని, 2017 బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, రైతు సంఘం నేత వంకుడోత్ కోబల్, నాయకులు ఎన్ ఎస్ రాజు, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు




# రామ్ నగర్ రామ్ మందిర్‌లో శ్రీరామనవమి ఏర్పాట్లు జోరుగా.





**సంగారెడ్డి, మార్చి 24,మన మహతి న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా రామ్ నగర్ రామ్ మందిర్‌లో జరిగే సీతారాముల కళ్యాణం, దర్శన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని నేత జగ్గారెడ్డి తెలిపారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.దర్శనానికి వచ్చే భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా క్యూ లైన్ వ్యవస్థను సమర్థంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్‌లో నిల్చున్న వారికి సీలింగ్ టెంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అలాగే, దర్శనం పూర్తి చేసుకున్న ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. శ్రీరామనవమి రోజు ఆలయానికి వచ్చే భక్తులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి దర్శనం ఆలస్యం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జగ్గారెడ్డి, అన్ని విధాలుగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యమని అన్నారు.

# తిరువూరు ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో - తిరువూరు డిగ్రీ కాలేజ్ యువత సాధికారిక ప్రోగ్రాం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.25**

తిరువూరు ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరువూరు డిగ్రీ కాలేజ్ లో విద్యార్థి విద్యార్థులకు యువత సాధికారిక పోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ కొడాలి సుజాత(జాబిల్లి హాస్పిటల్)మాట్లాడుతూ యువతకు అనేకమైన నైపుణ్యాలు నేర్చుకొని ప్రపంచ పటములో తిరువూరును నిలబెట్టాలి అన్నారు. అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ సయ్యద్ అబూ బకర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత యువ దేశము భారతదేశము అని ఈ యువశక్తికి వాడుకొని పైకి ఎదగాలన్నారు. ఐడియాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ మనము హిందుస్థాన్ మాత్రమే కాదు యంగాస్థాన్ కూడా.

యువత సాధికారిక మోడల్ గా మన పొరుగు దేశం ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయి మలాల బుల్లెట్ కీ

ఎదురొడ్డి చదువుకొని ఆడపిల్లల చదువు మీద అవగాహన కల్పించడం లో నోబెల్ బహుమతి వరించింది.

ప్రవీణ్ దత్ లెక్చరర్ మాట్లాడుతూ, మన కాలేజీ నుండి కూడా మంచి యూట్యూబర్,ఇన్ఫ్లుయెన్సర్ తయారు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో 50.మంది స్టూడెంట్స్,డి.రఘు రామ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్,

ఆర్ ప్రవీణ్ దత్,కే.నాగరాజ్, కె.రామకృష్ణ,ఆర్ దీప,ఐడియాస్ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి పాల్గొన్నారు.




# తిరువూరు మధిర రోడ్ లో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన శాసనసభ్యులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.25**

తిరువూరు పట్టణం,మధిర రోడ్డుకి చెందిన కొలికపోగు స్వాతి మరియు కోలా శ్యాం సుందరి అనే వారికి ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీమ్ (పిఎం ఎఫ్ఎంఈ ) ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు మంజూరు అయినటువంటి ఎగ్ కార్ట్ దుకాణాలను ప్రారంభించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుఫుడ్ పరిశ్రమలో చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటుకు సాయం అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని,మీరు మీ ప్రాంతంలోనే ఏదైనా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించి ఆర్థికంగా నిలబడాలని అనుకునే వారికి ఈ అవకాశం చాలా ఉపయోగపడుతుందని శాసనసభ్యులు వారు పేర్కొన్నారు.

మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే నిరుద్యోగ యువతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రుణాలు అందిస్తోందని అందరు ఉపయోగించుకోవాలని తెలియజేసిన శాసనస భ్యులు.ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు,పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.





# తిరువూరు ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో - తిరువూరు డిగ్రీ కాలేజ్ యువత సాధికారిక ప్రోగ్రాం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.25**

తిరువూరు ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరువూరు డిగ్రీ కాలేజ్ లో విద్యార్థి విద్యార్థులకు యువత సాధికారిక పోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ కొడాలి సుజాత(జాబిల్లి హాస్పిటల్)మాట్లాడుతూ యువతకు అనేకమైన నైపుణ్యాలు నేర్చుకొని ప్రపంచ పటములో తిరువూరును నిలబెట్టాలి అన్నారు. అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ సయ్యద్ అబూ బకర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత యువ దేశము భారతదేశము అని ఈ యువశక్తికి వాడుకొని పైకి ఎదగాలన్నారు. ఐడియాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ మనము హిందుస్థాన్ మాత్రమే కాదు యంగాస్థాన్ కూడా.యువత సాధికారిక మోడల్ గా మన పొరుగు దేశం ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయి మలాల బుల్లెట్ కీఎదురొడ్డి చదువుకొని ఆడపిల్లల చదువు మీద అవగాహన కల్పించడం లో నోబెల్ బహుమతి వరించింది.ప్రవీణ్ దత్ లెక్చరర్ మాట్లాడుతూ, మన కాలేజీ నుండి కూడా మంచి యూట్యూబర్,ఇన్ఫ్లుయెన్సర్ తయారు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో 50.మంది స్టూడెంట్స్,డి.రఘు రామ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్, ఆర్ ప్రవీణ్ దత్,కే.నాగరాజ్, కె.రామకృష్ణ,ఆర్ దీప,ఐడియాస్ కో ఆర్డినేటర్ కోటిరెడ్డి పాల్గొన్నారు.




# మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సవివర సవరణ అవగాహన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలియజేశారు.

**మేడ్చల్ --మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

త్వరలో ఓటర్ ప్రత్యేక సవివర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ అఫ్ ఎలక్టరల్ రోల్స్ ) -- అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ఓటర్ లిస్ట్ ప్రక్షాళన లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారం లు బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి తిరిగి అందచేస్తారని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సవివర సవరణ అవగాహన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలియజేశారు. ముందస్తు శిక్షణలో భాగంగా లీడర్షిప్ ఌ మోటివేషన్ ట్రైనర్స్ ఈ ఆర్ ఓ , ఏ ఈ ఆర్ ఓ , వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు లకు ఏసీనెట్ /బి ఎల్ ఓ యాప్ వాడకంలోని మెలుకువలను, సాంకేతిక అవగాహన కల్పించారు. నియోజికవర్గం వారీగా సూపర్వైసర్స్ , బూత్ లెవెల్ ఆఫీసర్స్ , రాజకీయ ప్రతినిదులు లకు రెండు రోజుల పాటు ఓటర్ ప్రత్యేక సవివర సవరణ (సార్ ) శిక్షణ కార్యక్రమం నిర్వహించబడతుందని, ఈ శిక్షణ అనంతరము బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఇంటింటికి తిరిగి ఓటర్ వివరాలను సేకరిస్తారని తద్వారా నిజమైన ఓటర్లు గుర్తించబడతారు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రావతి, ఆర్డీఓలు రాజేశ్వర్ రావు,శ్యామసుందర్, డిఎల్ఏంటి తిరుమలేశ్ , రవీంద్ర చారీ, తహాశీలదర్లు, డిప్యూటీ తహాశీలదర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు...





# జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ ఉసర్పంచ్ వరంగల్ జిల్లా గుగులోత్ రవీందర్ నాయక్



**మహబూబాద్ జిల్లా మార్చి 24 న్యూస్** జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లుచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన డిసిసి ఎస్టీ సెల్ చైర్మన్ మరియు సర్పంచ్ ఉప సర్పంచ్ వినోద రవీందర్ నాయక్, ట్రైసిటీస్ గోర్ బంజారా సంఘం నాయకులు డా. చందు నాయక్. భూక్య రాజునాయక్. కేలోతు బిక్షపతి నాయక్, భూక్య తిరుపతి నాయక్, డా. రాజునాయక్, భూక్య భద్ర నాయక్, లకావత్ రవీందర్ నాయక్, నరసింహ నాయక్, సాంబయ్య నాయక్, జుంకీలాల్ నాయక్, భగవాన్ నాయక్ తదితరులు ఈరోజు హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.

# జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లుచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఆర్ టి సి యూనియన్.



**మహబూబాబాద్ జిల్లా మార్చి 24 న్యూస్** జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన ఆర్టిసి ఎస్టీ యూనియన్ ఎంప్లాయిస్ సంఘం నాయకులు. మూడు రమేష్ నాయక్, సీతారామరాజు,సీతారాం నాయక్, ఎల్ ఎస్ కుమార్ తదితరులు ఈరోజు హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం ఇచ్చిన ఆర్ టి సి ఎస్ టి యూనియన్ ఎంప్లాయిస్ నాయకులు

# నారాయణపేట జిల్లా.సర్కారు దవాఖానలో 'ఫిజియోథెరపీ



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గత నాలుగు నెలలుగా ఫిజియోథెరపీ సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కీళ్ల నొప్పులు, పక్షవాతం వంటి సమస్యలతో వచ్చే బాధితులు చికిత్స అందక వెనుదిరుగుతున్నారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతోనే సేవలు ఆగిపోయాయని సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రోగులు వేడుకుంటున్నారు

# నేను కూడా హిందువునే బీజేపీకి మంత్రి వాకిటి శ్రీహరి.కౌంటర్



**మన మహతి. న్యూస్. ప్రతినిధి.**అసెంబ్లీ సాక్షిగా మంత్రి వాకిటి శ్రీహరి బీజేపీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. "నేను కూడా హిందువునే.. ప్రతిరోజు బొట్టు పెట్టుకుని భక్తితో దేవుడిని మొక్కుతా" అంటూ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలన్నీ మహాత్మా గాంధీని గౌరవిస్తుంటే, ఆయనను చంపిన గాడ్సేను పొగడటం ఏమిటని ప్రశ్నించారు. భారతదేశంలో ఎవరి మతాన్ని వారు అనుసరించే స్వే చ్ఛ ని, మతాలను రాజకీయాలకు వాడుకోవడం కాకుండా ఆచరణలో చూపాలని హితవు పలికారు.

## భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో పూర్తి స్థాయి లైటింగ్ పనులు రెండు రోజుల్లో పూర్తి. గిరిజన శాఖ ఇంజనీర్లకు అభినందనలు తెలిపిన గురుకుల సిబ్బంది.



**మన మహతి న్యూస్ భద్రాచలం**

గిరిజన శాఖ గురుకులాల సెక్రటరి ఆదేశాల మేరకు భద్రాచలం గురుకుల పాఠశాలలో పూర్తి స్థాయి లైటింగ్ పనులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ఆధ్వర్యంలో ఇంజనీర్ల బృందం కేవలం రెండే రెండు రోజుల్లో పూర్తి చేయాడము అభినందనీయము .

విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా పాఠశాల ప్రాంగణం, గ్రౌండ్, డార్మిటరీ, డైనింగ్ హాల్, గేట్ ప్రాంతాల్లో లైటింగ్ సౌకర్యాలను వేగంగా అమలు చేశారు.

ఈ పనులను సమయానికి పూర్తి చేసిన ఇంజనీర్ల బృందానికి ప్రిన్సిపాల్ మరియు బోధన సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం..!

**హైదరాబాద్** నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. వాతావరణ కేంద్ర సూచించినట్టే గత రెండు రోజులోగా చల్లబడిన వాతావరణం.. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమైంది. ఈదురు గాలులతో పాటటు వర్షం జోరుగా పడుతోంది. మాధాపూర్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, రాయదుర్గం, యూసుఫ్ గూడ వంటి ప్రాంతాల్లో దంచి కొడుతోంది. దాంతో, ఆఫీస్ నుంచి ఇంటికి బయల్దేరిన చాలామంది ఎక్కడిక్కడే చిక్కుకుపోయారు.

గత రెండు రోజులుగా పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసింది. కామారెడ్డిలో చిన్న చిన్న రాళ్ల పరిమాణంలో వడగళ్ల వాన పడింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌నూ మంగళవారం వరుణుడు పలకరించాడు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడమే ఆలస్యం చినుకులు మొదలయ్యాయి. మాధాపూర్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, రాయదుర్గం, యూసుఫ్ గూడ, జగద్గిరిగుట్ట, షాపూర్, చింతల్, బేగంపేట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మారెడ్‌పల్లిలో వర్షం దంచేస్తోంది. భారీగా వర్షం పడుతుండంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి: - జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారానికి, పర్యావరణ మేలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం కు సంబంధించిన ప్రచారానికి గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రచార వాహనాన్నిజెండా ఊపి ప్రారంభించినారు. కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చేందుకు లక్ష్యంగా ఏర్పాటైన ఈ పథకం క్రింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంటు ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని, ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ డెస్క్ 080-46733622, 46733633 అందుబాటులో ఉంటుందని, టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం లాంటి ఇతర వివరాలకు డబలయు .పీఎంసూర్యాఘర్ .గవ్ .ఇన్ వెబ్సైటు ద్వారా తెలుసుకోవచ్చని రెనెవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం

**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్రం**





**మన మహతి న్యూస్ హైదరాబాద్, మార్చి 24 :**

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మోహన్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ మహోత్సవానికి బంజారా సమాజానికి చెందిన పలువురు ప్రముఖులు, పెద్దలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా అమర్ సింగ్ తిలావట్, మాజీ మంత్రివర్యులు రవీంద్రనాథ్ , ట్రైకార్ మాజీ చైర్మన్ శ్రీ ఇస్లావత్ రామచంద్ర నాయక్ , తారాచంద్, దేవిదాస్, ధనుంజయ, దీప్లాల్, రాంబాల్, బాబురావు, కిషన్ నాయక్, బస్కి నాయక్, ఆర్. సీతారాం, విష్ణు నాయక్, కిషన్ సింగ్, సుమన్ రాథోడ్, భీముడు జరుపల నవీన్, చంద్రు , తేజవత్ భీముడు నాయక్ మీడియా సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన పెద్దలు, నాయకులు బంజారా సమాజ ఐక్యతే భవిష్యత్ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమాజాన్ని బలోపేతం చేయడం ద్వారా బంజారా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని అన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలో బంజారా సమాజం మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనాభా పెరుగుదల దృష్ట్యా భవిష్యత్తులో సీట్ల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నందున, ఇప్పటి నుంచే ఐకమత్యంతో రాజకీయంగా బలపడాలని సూచించారు. జాతీయ హక్కులు, గౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి బంజారా బాధ్యత అని పేర్కొంటూ, సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, సంఘ ఐక్యతను ప్రతిబింబించే విధంగా జరిగింది. ఇట్లు,మోహన్ సింగ్రాష్ట్ర అధ్యక్షులుఆల్ఇండియా బంజారా సేవా సంఘం (ఏ ఐ బి ఎస్ ఎస్ ), తెలంగాణ రాష్ట్ర శాఖ

# అసోసియేట్ ఎన్సిసి అధికారులకు మేధో సదస్సు లాల్ బహదూర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు

**వరంగల్ జిల్లా మార్చ్ 24 మన మహతి న్యూస్**





ఉమ్మడివరంగల్ మరియు ఉమ్మడి ఖమ్మం ఎన్సిసి వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో అసోసియేట్ ఎన్సిసి అధికారులకు," మేధో సదస్సు "నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు . ఈ కార్యక్రమం వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాల్కర్ వీరు చక్ర, పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సు 250 పై చిలుకు అధికారులు ఈ ప్రత్యేక సదస్సులో కార్గిల్ యుద్ధంలో టైగర్ హిల్స్ పై జాతీయ జెండా నెగిరేసిన ఆర్మీ ఉన్నతాధికారి వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు, ఎంపిక విధానం, రెండవ ఆర్మీ ఉపదలం ద్వారా ఆర్థిక సహాయం, కళాశాలలో ,పాఠశాలల స్థాయిలో శిక్షణ పద్ధతులపై కమాండింగ్ అధికారుల చేత ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. భారత ఆర్మీలో ప్రవేశాలు పొందడానికి ఎన్సిసి ఒక రాజబాటని యూనిఫామ్ ఆర్గనైజేషన్లో జాయిన్ కావడానికి గ్రౌండ్ లెవెల్ లో అసోసియేట్ ఎన్సిసి అధికారులు ముఖ్యపాత్ర నిర్వహించాలని యువ రక్తాన్ని దేశ రక్షణ రంగానికి కనెక్ట్ చేయడంలో ఎన్సిసి క్యాడేట్లో మరింత చైతన్యం తీసుకురావాలని అలసత్వం వహించకుండా కఠోరమైన క్రమశిక్షణ ద్వారా దేశభక్తిని పెంచి భారత రిపబ్లిక్ డేకు, జాతీయ సమైక్యతకు ,జాతి అడ్వెంచర్ క్యాంపులకు , తల సైనిక క్యాంపుకు, స్పెషల్ ఎన్ఐసి వంటి సెంటలు ఆర్గనైజ్డ్ క్యాంపుల్లో క్యాడేట్లలో మనోధైర్యాన్ని నింపాలని పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం మూడు గంటల వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. పటిష్టమైన దేశ రక్షణ కోసం ఎన్సిసి క్యాడేట్స్ను సిద్ధం చేసి వారిలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి కృషి చేయాలని దేశభక్తి కలిగిన పౌరులకు తయారుచేయడానికి గురువులుగా మీరు బాధ్యత నిర్వహించాలని శిక్షణాధికారులకు గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర తెలిపారు. 2026 జనవరిలో వరంగల్ గ్రూప్, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ఎక్కువ మందిని ఢిల్లీ కవాతులో పాల్గొన్న ఏకైక వరంగల్ గ్రూపు క్యాడేట్స్ను ఘనంగా బహుమతుల ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ బెటాలియన్ల కమాండింగ్ అధికారులు ప్రత్యేక అంశాలపై పవర్ పాయింట్ స్టేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు ఇందులో కల్నల్ ఎస్-ఎస్ రామదురై. కల్నల్ పి పి కిషోర్, కల్నల్ సంజయ్ కుమార్ బత్రా, ఆడమ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ తెన్నేటి, వింగ్ కమాండర్ ఆర్య, ఎన్సిసి లో వచ్చిన నూతన మార్పులపై అప్డేట్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, లెఫ్టినెంట్ డాక్టర్ ఎస్ స్వామి, ఫ్లయింగ్ ఆఫీసర్ సందీప్, ఫ్లయింగ్ ఆఫీసర్ ప్రసాద్, లెఫ్టినెంట్ ఓంకార్, లెఫ్టినెంట్ సబిత, కెప్టెన్ రణధీర్, మునిజందర్ రెడ్డి, చీఫ్ ఆఫీసర్ రవీందర్, రాజమాణిక్యం పదవ తెలంగాణ బెటాలియన్, ఎనిమిదవ గర్ల్స్ , నాల్గవ ఎయిర్ ఫోర్స్ బెటాలియన్, ఒకటవ టెక్నికల్ సిటిఆర్ బెటాలియన్, 11వ బెటాలియన్ ఖమ్మం అసోసియేట్ ఎన్సిసి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 9లోగా పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాల్సిందే ప్రభుత్వానికి హైకోర్టు డెడ్‌లైన్



**హైదరాబాద్ :** పదవీ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వ ఉద్యో గులు దాచుకున్న కష్టార్జితమని, ఇదేమీ ప్రభుత్వ సొమ్ము కాదని హైకోర్టు పేర్కొంది. ఈ సొమ్ము అందుకోకుండానే సుమారు 80 మందికి పైగా ప్రాణాలొదిలారని, చెల్లింపులు చేయాలని 6 నుంచి 9 నెలల వరకు గడువు ఇచ్చినా ప్రయో జనం లేకుండా పోతోందని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెల్లింపులపై కోర్టు ఒత్తిడి చేయాల్సిన అవసరం లేదని, అది మీ తప్పనిసరి బాధ్యత అని, ఏప్రిల్ 9 వరకు గడువు ఇస్తున్నామని హైకోర్టు పేర్కొంది.ఏప్రిల్ 9లోగా చెల్లించాలంటూ : వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛన్, జీపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, ఆర్జిత సెలవు, సరెండర్ సెలవు, గ్రూపు ఇన్సూరెన్స్ వంటి పదవీ ప్రయోజనా లను ఏప్రిల్ 9లోగా చెల్లించాలంటూ ప్రభుత్వా నికి హైకోర్టు తేల్చి చెప్పింది. గడువులోగా చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కో వాల్సి ఉంటుందంటూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాను హెచ్చరించి ంది. పెండింగ్ ఉన్న 2600 మందికీ సొమ్ము చెల్లించాలని, అలా చెల్లించని పక్షంలో విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలం టూ గత ఏడాది ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై దాఖలైన సుమారు 654 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ రాజేశ్వరరావు విచారణ చేపట్టారు.కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ : అసెంబ్లీ జరుగుతున్నందున ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరుకా లేకపోతు న్నారని, హాజరు మినహాయింపునకు అనుమతించాలని ప్రభుత్వ న్యాయవాది న్యాయ మూర్తిని కోరారు. దీనిని నిరాకరించిన న్యాయ మూర్తి కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ జరుగుతుందని ముందే తెలుసని, హాజరు మినహాయింపు ఇవ్వలేమన్నారు. కావాలంటే రాత్రి దాకా ఉంటామంటూ విచారణను వాయిదా వేశారు. కోర్టు ముగింపు సమయంలో సందీప్‌కుమార్ సుల్తానియా ఆన్‌లైన్‌లో హాజరు కాగా, బకాయిల చెల్లింపుపై న్యాయమూర్తి ఆయనను ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ ప్రయోజనాల కోసం దాఖలైన పిటిషన్లలో ప్రభుత్వానికి 6 నుంచి 9 నెలల గడువు మంజూరు చేసినా అమలు కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయన్నారు. నగదు లేనందున : అయినా అమలు చేయకుండా పదే పదే ప్రభుత్వ న్యాయవాది గడువు కోరుతున్నారన్నారు. ఇప్పటికే 80 మందికి పైగా చనిపోయారని, కోర్టు ఉత్తర్వుల అమలుపై ఏం చెబుతారని ప్రశ్నించారు. సందీప్ కుమార్ సుల్తానియా వివరణ ఇస్తూ మొత్తం 3,656 మందికి టోకెన్లు జారీ చేశామని, 1056 మందికి చెల్లింపులు జరిగాయని, మరో 2600 మందికి చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నెల 31లోగా చెల్లిస్తామన్నారు. నగదు లేనందున చెల్లించ లేకపోతున్నామనగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ వాటన్నింటితో సంబంధం లేదని, ఒక తేదీని చెప్పాలని ఆలోగా చెల్లించాల్సిందేనన్నారు.4 వారాల గడువు కుదరదు - ఏప్రిల్ 9లోగా ఇవ్వాలి : దీనిపై సందీప్ కుమార్ సుల్తానియా సమాధానమిస్తూ 4 వారాల గడువు ఇస్తే వెసులుబాటు ఉంటుందని, లేదంటే కోర్టు ఒత్తిడి చేస్తే ఈ నెల 31లోగా చెల్లిస్తామన్నారు. దీనివల్ల మరో సెక్టార్ చెల్లింపులు నిలిపి వేయాల్సి వస్తుందనగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ కోర్టు ఒత్తిడి తీసుకురావడమేమిటని ప్రశ్నించారు. పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాల్సిన తప్పనిసరి బాధ్యత మీపై ఉందన్నారు. 4 వారాల గడువు కుదరదని, ఏప్రిల్ 9వ తేదీ దాకా గడువు ఇస్తామని, ఆలోగా చెల్లింపులు జరుపుతామన్న హామీని రికార్డు చేస్తున్నామన్నారు. ఒకవేళ చెల్లింపులు చేయకపోతే కోర్టు ధిక్కరణ పిటిషన్లలో ప్రతి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందంటూ స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో ఇంధన కొరత లేదు: ఆందోళన చెందవద్దు: సీపీ సజ్జనార్




**హైదరాబాద్ :** నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ) కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు.నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్పబంక్‌లవద్దబారులుతీరవద్దని సూచించారు.

## 'మంత్రి పదవి ఇస్తామని గతంలో హైకమాండ్ హామీ.



**హైదరాబాద్ :** కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియ దన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుం దన్నారు.నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంద ని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమ న్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానన్నారు.

## విజయవాడకు రెండు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం



**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి : శాసన సభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు ఉన్నాయని, రోడ్డు దాటాలి అంటే ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది ప్రమాదానికి గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. తుక్కుగూడ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిని ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుద్దారం, నాగులపల్లి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి : పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని గుర్తు చేశారు. మంజూరు అయితే చేయించారని కానీ పనులు ఎప్పటి వరకు ప్రారంభిస్తారనేది మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మత సంప్రదాయాలకు అనుగుణంగా మరొక్క చోట స్థలాలు కేటాయిస్తే, ట్రాఫిక్ రద్దీ తగ్గించవచ్చని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం : హైదరాబాద్ జంట నగరాల రోడ్లపైనే సభ్యులు మాట్లాడారని, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 65 కాలనీలు అక్కడ ఉన్నాయని, దాదాపు 12 లక్షల మంది ఉన్నారని అన్నారు. నాగపూర్ తరహాలో డబుల్ డెక్కర్ రోడ్డు కావాలని నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు. డబుల్ డెక్కర్ రోడ్డు ప్రపోజల్స్ పంపడం జరిగిందని మూడు, నాలుగు నెలల్లో మంజూరు చేయించుకుని, ఆరు నెలల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోని విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా 6 లైన్ రోడ్?తో పాటు డబుల్ డెక్కర్ మంజూరు చేయించుకున్నామని వివరించారు.

# పీజీ మెడికల్ సీట్లపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 24 :** తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సిలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమే..ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని మిగిలిపోవడం సహజమే..ఇప్పటికే ఏడు రౌండ్ల ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.నేషనల్ మెడికల్ కమిషన్ ( వాదన..ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందిన వేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.తదుపరి అవకాశం..సీటు రాని విద్యార్థులు వచ్చే ఏడాది జరిగే పరీక్షకు సిద్ధమవ్వడం తప్ప మరో మార్గం లేదు. ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు మిగిలిపోవడానికి ప్రధాన కారణం అధిక ఫీజులేనని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. వైద్య విద్యలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టం చేసింది. సీట్లు మిగిలిపోయాయనే కారణంతో విద్యా సంవత్సరాన్ని వృథా చేయలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

## ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం




**హైదరాబాద్, మార్చి 24 :** విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఇవాళ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. దీన్ని అడ్డుకున్న పోలీసులు.. వారిని నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు మాట్లాడుతూ.. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని అన్నారు. ఇది రాజ్యాంగ హక్కులను హరించడమే అని స్పష్టం చేశారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు: సిట్ విచారణలో సంచలన విషయాలు



**హైదరాబాద్ , మార్చి 24 :** బీఆర్ఎస్ తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేంద్రంగా సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. నిందితుల వాంగ్మూలాలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. ముగ్గురు నిందితులను విడివిడిగా విచారిస్తున్న సిట్ బృందం పలు సంచలన విషయాలను రాబట్టింది. ప్రధాన నిందితుడు రోహిత్ రెడ్డి గత ఏడాది కాలంగా క్రమం తప్పకుండా డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.తప్పుదోవ పట్టించిన కౌశిక్ రవి.ఈ కేసులో డ్రగ్స్ సరఫరా చేసిన అభిషేక్ సింగ్ అత్యంత కీలకంగా మారాడు. రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు అతని డ్రైవర్ సిలివేరి శరత్, అవుటర్ రింగ్ రోడ్ వద్ద అభిషేక్ నుంచి డ్రగ్స్ సేకరించినట్లు సిట్ విచారణలో తేలింది. నిందితుల్లో ఒకరైన కౌశిక్ రవి, డ్రగ్స్ సిమ్లా నుంచి తెచ్చినట్లు పోలీసులకు చెప్పి దర్యాప్తును పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే, సిట్ తనదైన శైలిలో విచారించడంతో అసలు విషయం బయటపడింది.మిస్టరీగా మారిన పెడ్లర్ అభిషేక్ సింగ్ పరారీ(డ్రగ్స్ పార్టీ వ్యవహారం బయటకు రాగానే పెడ్లర్ అభిషేక్ సింగ్ అదృశ్యమయ్యాడు. ఈ నెల 16 నుంచి తన కుమారుడు కనిపించడం లేదని అభిషేక్ తండ్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం అభిషేక్ పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకుంటే ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంతమంది ప్రముఖుల పేర్లు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. సిట్ తదుపరి చర్యలునిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి సీన్ రీ-కన్స్ట్రక్షన్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. నిందితుల మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా, వాట్సాప్ చాట్‌లను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు.

# బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్



**హైదరాబాద్, మార్చి 24:** గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వ్యవసాయంపై కేంద్రం నల్ల చట్టాలు తీసుకు వస్తే.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేశారన్నారు. దాంతో కేంద్రం వెనక్కి తగ్గిందని సీతక్క గుర్తు చేశారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్లను రుణమాఫీ చేశారు కానీ రైతు రుణమాఫీ మాత్రం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు.
బ్యాంకింగ్ రుణాల కింద రూ.58 వేల కోట్ల మంజూరు చేశామని సీతక్క గుర్తు చేశారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, సన్న వడ్లతోపాటు రూ. నాలుగున్నర లక్షల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని తెలిపారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పని లేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్స్ ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని ప్రకటించారని చెప్పారు.రూ. 50కే లీటర్ పెట్రోల్ ఇస్తామన్నారని సీతక్క గుర్తు చేశారు. కానీ పెట్రోల్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచారంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలు నెరవేర్చకుండా వట్టిగా ప్రసంగిస్తే ఏం ఉపయోగం అంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా సీతక్క చురకలంటించారు. తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నులు కావాలి కానీ.. ఆ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మాత్రం పట్టవా అంటూ బీజేపీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు.గత ప్రభుత్వ తీరు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో తాము పని చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయడం మీకే చెల్లిందంటూ బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వరరెడ్డి తీరును ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎండగట్టారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com